ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 21.05.2024 సమయం: 13-10 గంటలు

ముఖ్యాంశాలు

1. ధాన్యం సేకరణ విషయంలో ప్రతిపక్షాలు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆరోపించారు.

2. వరి పంటకు 500 రూపాయల బోనస్ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందని బిఆర్ఎస్, బిజెపి పార్టీలు విమర్శించాయి.

3. మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధి వర్ధంతిని ఈరోజు ఉగ్రవాద వ్యతిరేక దినంగా పాటిస్తున్నారు. హైదరాబాద్ సోమాజీగూడలో రాజీవ్ విగ్రహానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

4. సంగారెడ్డి లోని పండ్ల పరిశోధనా కేంద్రం ఆధ్వర్యంలో రెండు రోజుల మామిడి పండ్ల ప్రదర్శన ఈరోజు ప్రారంభమైంది.

**భట్టి విక్రమార్క**

ధాన్యం సేకరణ విషయంలో ప్రతిపక్షాలు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆరోపించారు. ఈరోజు హైదరాబాద్ లో విలేకరులో మాట్లాడుతు... కొనుగోలు కేంద్రాల వల్ల తడిచిన ధాన్యాన్ని కూడా కనీస మద్దతు ధరతో కొనుగోలు చేసి, మూడు రోజుల్లోగా నగదును రైతుల ఖాతాల్లో వేస్తున్నట్లు చెప్పారు. ఎన్ని లక్షల టన్నుల ధాన్యాన్నైనా మద్దతు ధరతో కొంటున్నదని , రైతులను తప్పుదోవ పట్టించే ప్రచారాన్ని మానుకోవాలని ఆయన ప్రతిపక్షాలకు హితవు పలికారు. వరికి క్వింటాలుకు 500 రూపాయల బోనస్ ను మొదట సన్న రకాలతో ప్రారంభిస్తున్నట్లు స్పష్టం చేశారు.

బైట్ ... భట్టి విక్రమార్క

ఎం.ఎస్.ఎల్

బీఆర్ఎస్

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మరో ఎన్నికల హామీని దాటవేసిందని బీఆర్ఎస్ నేతలు ఆరోపించారు. ఆరు గ్యారంటీల్లో భాగంగా వరిపంటకు 500 రూపాయల బోనస్ ఇస్తామని చెప్పి ఇప్పుడు సన్న రకం ధాన్యానికి మాత్రమే బోనస్ అని , దొడ్డు వడ్లకు ఇవ్వకుండా మోసం చేసిందని బి ఆర్ ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు తారక రామారావు ఆరోపించారు . సాగునీరు, కరెంట్ విషయంలో కూడా రైతులను మోసం చేశారని, రైతులు కష్టపడి పండించిన ధాన్యాన్ని కొనకుండా అకాల వర్షాలపాలు చేశారని తారకరామారావు విమర్శించారు . తెలంగాణలో దాదాపు 90 శాతం దొడ్డు రకం వడ్లనే పండిస్తారని . బోనస్ ఇవ్వాల్సింది దొడ్డు రకం వడ్లకే గాని సన్న రకాలకే బోనస్ ఇస్తామనడం అదీ కూడా వచ్చే సీజన్ నుంచి ఇస్తామనడం రైతులను దగా చేయడమేనని మాజీమంత్రి హరీష్ రావు విమర్శించారు.

(DESK)

బిజెపి

వరి పంటకు బోనస్ విషయంలో కాంగ్రెస్ పార్టీ రైతులను మోసం చేసిందని దొడ్డు వడ్లు ఎక్కువగా పండించే రైతులకు మొండి చేయి చూపించిందని బిజెపి ఆరోపించింది. పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎన్వీ సుభాష్ ఒక ప్రకటన చేస్తూ... సబ్బండ వర్గాల పోరాటంతోనే తెలంగాణ ఉద్యమం సాహాకం అయిందని కానీ బిఆర్ఎస్ , కాంగ్రెస్ పార్టీలు ఎప్పటికప్పుడు ఉద్యమాన్ని తమ ఖాతాలో వేసుకుని రాజకీయ క్రీడ ఆడుతున్నాయని విమర్శించారు. బిఆర్ఎస్ అధినేత చంద్రశేఖరరావు బంగారు తెలంగాణ పేరుతో ప్రజలు బతకలేని తెలంగాణగా మార్చారని , ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాల పేరుతో ఘనత చాటుకునే ప్రయత్నం చేస్తున్నాయని ఆరోపించారు. భారతీయ జనతా పార్టీ మాత్రం మొదటి నుంచి తెలంగాణకు

మద్దతిస్తోందని, తెలంగాణ బిల్లు ఆమోదంలో దివంగత సుష్మా స్వరాజ్ , అరుణ్ జైట్లీ ప్రధాన పాత్ర పోషించారని ఆయన గుర్తు చేశారు.

ఎం.ఎస్.ఎల్

ప్రచారం- నల్లగొండ

స్థానిక సంస్థల ఎన్నికలలో లబ్ధి కోసమే ఆగస్టు 15లోపు రుణమాఫీ పేరుతో రైతులను మభ్య పెడుతున్నారని, ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే రుణమాఫీకి అప్పటివరకు వరకు ఆగటం ఎందుకని జూన్ 5తో ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే అమలు చేయాలని మాజీ మంత్రి , సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.. . పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా నల్లగొండ జిల్లా కేంద్రంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ, గతంలో నాలుగుసార్లు జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఘన విజయం సాధించిందని , ఈసారి కూడా బీఆర్ఎస్ అభ్యర్థి రాకేషరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. మరో మాజీమంత్రి శ్రీనివాస్ గౌడ్ కూడా పాల్గొన్నారు.

(పి టి సి)

**రాజీవ్ గాంధీ**

భారత రత్న , మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ వర్ధంతిని ఈరోజు ఉగ్రవాద వ్యతిరేక దినంగా పాటిస్తున్నారు. 1991 మే 21న రాజీవ్ గాంధి శ్రీ పెరంబదూర్ వద్ద ఎల్టిటిఈ ఉగ్రవాదుల చేతులో హతమయ్యారు. సమాజంపై , జాతిపై ఉగ్రవాదం, హింస చూపించే వ్యతిరేక ప్రభావం గురించి ప్రజలను చైతన్య పరిచేందుకు అప్పటి నుంచి ఏటా రాజీవ్ వర్ధంతిని ఉగ్రవాద వ్యతిరేక దినంగా పాటిస్తున్నారు. తెలంగాణ వ్యాప్తంగా రాజీవ్ గాంధికి ఘనంగా నివాళులు ఆర్పిస్తున్నారు. వివిధ ప్రాంతాలలో రాజీవ్ గాంధీ విగ్రహాలకు కాంగ్రెసు నాయకులు పూలమాలలు వేసి అర్పించారు . హైదరాబాద్ సోమాజిగూడలో రాజీవ్ గాంధీ విగ్రహానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు . ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క , AICC ఇంచార్జ్ దీపా దాస్ మున్షీ, పలువురు సీనియర్ నాయకులు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు హాజరయ్యారు . ప్రదేశ్ కాంగ్రెసు కార్యాలయం గాంధీ

భవన్ లో రాజీవ్ గాంధీ వర్ధంతి చిత్రపటం వద్ద నాయకులు పుష్పాంజలి ఘటించారు . చారిత్రక చార్మినార్ వద్ద సద్భావనా యాత్ర స్మారక సంఘం అధ్వర్యంలో రాజీవ్ గాంధీకి ఘనంగా నివాళి అర్పించారు . దేశంలో పేదల అభ్యున్నతికి , యువత అభివృద్ధికి ఆయన అందించిన సేవలను గుర్తు చేసుకున్నారు.

(MSL)

**యాడ్ రాజీవ్ గాంధి**

మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధి వర్ధంతి సందర్భంగా రాజన్న సిరిసిల్లా జిల్లాలోని సిరిసిల్ల , వేములవాడ పట్టణాలతో పాటు అన్ని మండలాలు , గ్రామాల్లో ఆయన విగ్రహాలు , చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాజీవ్ గాంధి చిత్ర పటానికి కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్ పూలమాల వేసి నివాళులర్పించారు.

పిటిసి .. సిరిసిల్లా/మెదక్

**సంగారెడ్డి-మామిడి మేళా**

సంగారెడ్డి ఫలపరిశోధనా కేంద్రంలో రెండు రోజుల మామిడిపండ్ల ప్రదర్శన ఈరోజు ప్రారంభమైంది. వందకు పైగా రకాల మామిడిపండ్లను , మామిడి మొక్కలను ప్రదర్శనలో విక్రయానికి ఉంచారు. కొండా లక్ష్మణ్ బాపూజీ విశ్వ విద్యాలయం వైస్ ఛాన్సులర్ నీరజా ప్రభాకర్ మాట్లాడుతూ... సంగారెడ్డి పరిశోధనా కేంద్రం నుంచి పలు మామిడి రకాలను రైతులకు అందిస్తూ , మామిడి సాగులో అధిక దిగుబడికి కృషి చేస్తుందని అన్నారు. ఈదురుగాలులు, వర్షాలకు తట్టుకునే మామిడి మొక్కలను ఈ కేంద్రం అభివృద్ధి చేసిందని నీరజా ప్రభాకర్ తెలిపారు.

బైట్ ... నీరజా ప్రభాకర్

పెద్ద సంఖ్యలో శాస్త్రవేత్తలు, రైతులు ఈ ప్రదర్శనలో పాల్గొంటున్నారు.

(PTC)

నాగర్ కర్నూలు- విత్తన మేళా

రైతులకు నాణ్యమైన విత్తనాలను అందించాలనే ఉద్దేశంతో నాగర్ కర్నూలు జిల్లా బిజినేపల్లి మండలంలోని పాలెం ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం ఆద్వర్యంలో ఈనెల 24న విత్తన మేళా నిర్వహించనున్నారు . ఈ కార్యక్రమంలో వివిధ రకాల పంటలకు సంబంధించిన నాణ్యమైన విత్తన రకాలను విక్రయానికి అందుబాటులో ఉంచడంతో పాటు పంటల సమగ్ర సమాచారం గురించి శాస్త్రవేత్తలు అవగాహన కల్పిస్తారు . రైతులకు అవసరమైన వరి , వేరుశనగ, తెల్లజొన్న, పచ్చజొన్నలు, కందులు, మినుములు లాంటి పలు రకాల విత్తనాలు అందుబాటులో ఉంటాయని పాలెం ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం సహ పరిశోధనా సంచాలకులు డాక్టర్ యం.మల్లారెడ్డి తెలిపారు.

(PTC)

మృతి- రాజన్న సిరిసిల్ల

రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం వెంకట్రావు పేట గ్రామంలోని కేశవరావు చెరువులో ఈ ఉదయం మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం పనులు చేస్తున్న కూలీల పై మట్టి పెళ్ళలు విరిగిపడడంతో మారుపాక రాజవ్వ అనే మహిళా కూలి మృతి చెందింది. మరో ఆరుగురు ఉపాధి హామీ కూలీలకు తీవ్రంగా గాయాలయ్యాయి.వారిని చికిత్స నిమిత్తం సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు . ఈ సందర్భంగా కోనరావుపేట మండల ఉపాధి హామీ పథకం ఏపీవో మంచి కట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ...
మృతి చెందిన రాజవ్వ కుటుంబానికి రెండు లక్షల రూపాయల నష్టపరిహారం ఇవ్వనున్నట్టు తెలిపారు. గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందించనున్నట్టు చెప్పారు.

(PTC)

**కామారెడ్డి**

కామారెడ్డి జిల్లాలో యాసంగి సీజన్ ధాన్యం సేకరణను ఈనెల 24వ తేది లోగా పూర్తి చేయాలని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ చంద్రమోహన్ అధికారులను ఆదేశించారు. వర్షాల నేపధ్యంలో ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో నిల్వ ఉంచకుండా లారీలు ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు రైస్ మిల్లులకు పంపాలని సూచించారు.

పిటిసి, సిరిసిల్ల

**స్టేట్ బ్యాంకు- నల్లగొండ**

సైబర్ నేరగాళ్ల వల్ల జరిగే వివిధ రకాల మోసాలు , డబ్బు నష్టం జరిగినప్పుడు వెంటనే రికవరీ చెయ్యటానికి 1930 టోల్ ఫ్రీ నంబరుకు కాల్ చేయాలని భారతీయ స్టేట్ బ్యాంకు నల్గొండ డిజియం ప్రశాంత్ కుమారు బరియారు సూచించారు . 1930 నెంబరు గురించి ప్రజలలో అవగాహన కల్పించేందుకు భారతీయ స్టేట్ బ్యాంకు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రచార వాహనాన్ని ఆయన నల్గొండ రీజినల్ మేనేజర్ మొహమ్మద్ అలీముద్దీన్ తో కలిసి జండా ఊపి ప్రారంభించారు.

(PTC)